
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5
మంగళవారం 22 ఏప్రిల్ 2025

# మహాత్మ బసవేశ్వర జయంతిని అధికారికంగా గుర్తించడం అభినందనీయం

- వీరశైవులను ఓబీసీలుగా గుర్తించేందుకు కృషి చేయాలి.
- గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర మహాస్వాములు.

ఉరవకొండ, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
వీరశైవ ధర్మ వ్యవస్థాపకులు శ్రీ మహాత్మ బసవేశ్వరుల వారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం, అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమని గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర మహాస్వాములు, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర మహా స్వాములు, నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు పేర్కొన్నారు. బసవేశ్వర జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం పట్ల సోమవారం స్థానిక గరిమఠం నందు నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గవిమఠం పీఠాధిపతులు, మరియు ఉత్తరాధికారి పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసవ జయంతిని అధికారికంగా గుర్తించడం పట్ల రాష్ట్రంలోని వీరశైవులందరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఇందుకోసం కృషి చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది వరకే కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలలో బసవ జయంతిని అధికారికంగా గుర్తించడం జరిగిందని ఇప్పుడు ఈ గుర్తింపు మన రాష్ట్రంలోనూ దక్కడం హర్షణీయమన్నారు.
వీరశైవుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఇందులో భాగంగా ప్రధానంగా కేంద్రం ద్వారా వీరశైవులను ఓబీసీలుగా గుర్తించేందుకు కృషి చేయాలన్నారు. తద్వారా భవిష్యత్తులో వీరశైవులందరూ విద్య ఉద్యోగ సామాజిక తదితర రంగాల్లో మరింత మెరుగైన అవకాశాలు చేజిక్కించుకోనే అవకాశం లభిస్తుందన్నారు.



బసవ జయంతి వేడుకలు జయప్రదం చేయండి.

ఉరవకొండ పట్టణంలో మే ఒకటవ తేదీన గురువారం రోజు జరిగే బసవ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని గవి మఠం ఉత్తరాధికారి, నియోజకవర్గం%శ్రీ% వీరశైవ సంక్షేమ సమాజం కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు. సమావేశం అనంతరం వారు మాట్లాడుతూ బసవ జయంతి వేడుకలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ప్రతి వీరశై వుడు తప్పక తరలివచ్చి పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో తాలూకా వీరశైవ సంక్షేమ సమాజం కమిటీ సభ్యులు పాటిల్ నాగనగౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్ దేశాయ్ వీరేష్, మోపిడి చంద్ర మౌళి చీకలగురికి బొజ్జప్ప , సత్యనారాయణ ,రాకెట్ల వీరేష్ స్వామి మల్లాపురం,, యోగి స్వామి,జయరామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి నీలకంఠ డిష్ మల్లికార్జున, రామ్మోహన్, దేశాయ్ యర్రిస్వామి మేటి నాగరాజు దేశాయ్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఫోటో యూకేడి రైట్ అప్. బసవ జయంతి విజయవంతం చేయండి

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన గ్రేస్ ఇవాంజెలిన్




కూడేరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామానికి చెందిన ప్రస్తుత అనంతపురంలో నివాసముంటున్న గ్రేస్ ఇవాంజెలిన్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించింది.
ప్రపంచంలోనే ఒక ఉన్నతమైన పురస్కారం ఏమైనా ఉందంటే అది గిన్నిస్ వరల్డ్ రికార్డ్ పురస్కారము మాత్రమేనని
ఈ ప్రపంచ స్థాయి పురస్కారాన్ని అందుకోవడం అంటే సులభమైన విషయం కాదు. మరియు గిన్నిస్ బుక్ లో పేరు సంపాదించడం అంటే అది ఊహకు అందని విషయం. అంతటి గొప్పదైన ప్రపంచ స్థాయి పురస్కారానికి గ్రేస్ ఇవాంజెలిన్ ఎంపిక కావడం ఎంతో అరుదు. అటువంటి ప్రపంచ స్థాయి పురస్కారాన్ని కూడా అందుకొని పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని నిరూపించారు. కూడేరు మండలం ముద్దలాపురం గ్రామం దళిత కుటుంబానికి చెందిన జన్న పెన్నోబిలం తండ్రి లక్ష్మన్న తపాలా శాఖలో విధులు నిర్వహిస్తూ తనలో దాగివున్న ప్రత్యేక కళకు పదును పెట్టి అలాగే తన కూతురు జన్న. గ్రేస్ ఇవాంజెలిన్ లో ఉన్న కళకు పదును పెట్టించి సంగీతము పట్ల తమకున్న అపారమైన ఆసక్తిని చాటారు. 01-12- 2024 న విజయవాడకు చెందిన హాలేల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఆన్లైన్ సంగీత ప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీ ప్రదర్శనలో ప్రపంచంలోని 18 దేశాలకు చెందిన 1092 మంది సంగీత విద్వాంసులు పాల్గొని ఒకేసారి ఒక గంట వ్యవధిలో సంగీతము లోని మూడు సరళి స్వరాలను కీబోర్డులో వాయిస్తూ ఆలాపన చేస్తున్న వీడియోలను ఇన్స్టాగ్రామ్ ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వెబ్ సైట్ కు అప్ లోడ్ చేశారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ఆ వీడియోలను పరిశీలించి1046 మందిని విజేతలుగా ప్రకటించారు. అందులో మన కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన తండ్రి కూతురు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో విజేతలుగా స్థానం సంపాదించడం గొప్ప విషయం. వీరి ప్రతిభను గుర్తించి 14 -04-2025 తేదీన హైదరాబాద్ వేదికగా హాలేల్ సంగీత పాఠశాల అధినేత శ్రీ వేణుగోపాల్ వీరికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మెడల్ ను అందజేసి సత్కరించారు

## శ్రీ వాణి స్కూల్లో ఆఫ్ లెర్నింగ్ వార్షికోత్సవ వేడుక

- శివరావు కళ్యాణ మండపం వేదికగా 23 న వార్షికోత్సవ వేడుక
- ముఖ్య అతిథులుగా సిఐ రాజు, ఎంఈఓ మహమ్మద్ గౌస్, సాయి కృష్ణ-2
- అందరూ ఆహ్వానితులే శ్రీ వాణి స్కూల్ కరెస్పాండెంట్ హేమావతి




కూడేరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 23-4-2025 తేదీన పాఠశాల వార్షికోత్సవాన్ని మండల కేంద్రంలోని శివరావు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు , మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్, ఎంఈఓ సాయి కృష్ణ-2 ను ఆహ్వానిస్తున్నట్లు శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ హేమావతి తెలియజేశారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవంలో భాగంగా (విద్యా సంవత్సరం ఆఖరిలో) విద్యార్థిని, విద్యార్థులతో కలిసి విద్యకు సంబంధించిన అంశాలతో పాటు , విద్యార్థి, విద్యార్థినీల ఈ యొక్క క్రమశిక్షణ, విద్య నైపుణ్యం తో పాటు విద్యార్థులు యొక్క ప్రతిభను కనబడచడానికి అలాగే ఉత్తమ విద్యా బోధనలు ఏ ఏ పద్ధతి ద్వారా విద్యా పఠనాన్ని అవలంబిస్తే భవిష్యత్తులో విద్యార్థి , విద్యార్థినీలు నాణ్యమైన విద్య తోపాటు అన్ని రంగాలలో స్థిరపడే విధంగా పాఠశాల యాజమాన్యం క్షేత్రస్థాయిలో విద్యార్థి విద్యార్థిలకు క్రమశిక్షణ మరియు ఉత్తమ విద్యా బోధనను అందిస్తూ తర్ఫీదు నిస్తూ విద్యకు సంబంధించిన సాంస్కృత కార్యక్రమాలతో పాటు విద్యార్థి విద్యార్థినీలు విద్యా సంవత్సరం ఆఖరికి విద్యార్థుల యొక్క ప్రతిభను కనబరుస్తూ ఉల్లాసంగా నూతన విద్యా సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ప్రశాంతతను చేకూర్చే విధంగా శివరావు కళ్యాణమండపం వేదికగా 23వ తేదీన పెద్ద ఎత్తున వార్షికోత్సవ వేడుకను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విద్యార్థి, విద్యార్థిని తల్లిదండ్రులు కూడా హాజరవుతున్నట్లు అదేవిధంగా వార్షికోత్సవానికి అందరూ ఆహ్వానితులేనని 23 న జరిగే వార్షికోత్సవాన్ని వీక్షించి విజయవంతం చేయవలసిందిగా శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ హేమావతి ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు

## సంజీవపురం గ్రామంలో రైతు సురేంద్ర నాయుడుని పరామర్శించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
బత్తలపల్లి మండలంలోని సంజీవపురం గ్రామంలో రైతు సురేంద్ర నాయుడు ఐదు నెలల క్రితం తనకు చెందిన రెండు ఎకరాల పొలంలో నాటిన 580 దానిమ్మ చెట్లలో, ఆదివారం గుర్తు తెలియని దుండగులు 43 చెట్లను ధ్వంసం చేశారు. విషయాన్ని తెలుసుకున్న ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సోమవారం బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి రైతు సురేంద్ర నాయుడును పరామర్శించారు. అనంతరం సంఘటన జరిగిన తోటకు స్వయంగా వెళ్లి ధ్వంసమైన దానిమ్మ చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం మన జీవనాధారమైన రంగం. ఇలాంటి విధ్వంసకర చర్యలు రైతుల మనోబలాన్ని దెబ్బతీసే పనులు. రైతును లక్ష్యంగా చేసుకొని జరిపే దాడులు ఏ రాజకీయానికీ, సమాజానికీ మంచివికావు. తదనంతరం పోలీసు అధికారులతో మాట్లాడి ఈ ఘటనపై పూర్తి వివరాలను సేకరించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత రైతుకు న్యాయం జరగే విధంగా బీజేపీ పూర్తిగా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు

## గిరిజన అనాధలను ఆదుకోవాలి.



ఉరవకొండ, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
గిరిజన అనాధలను ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వానికి విన్నవించారు.
పి వెంకటేష్ నాయక్ పి సోమక్క భాయ్ కి ఇద్దరు ఆడపిల్లలు సంతానం వీరిది వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా గ్రామం జీవనాధారం కోసం ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు సోమక్క భాయ్ అంగన్వాడి కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహించేది ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందినది ఆ ఇద్దరు బాలికలకు తండ్రి ఆధారమై బతుకు బండిని అతి కష్టం మీద లాగేవాడు మొదటి పాపా పూర్తిగా వికలాంగురాలు రెండవ పాపా తిరుపతి యూనివర్సిటీ నందు పిజి చదువుతున్నది బాలికల విద్య పట్ల ఆసక్తి కలిగిన వెంకటేష్ నాయక్ కూలి నాలి చేస్తూ తన అమ్మాయిని పీజీ వరకు చదివించారు అయితే ఆదివారం ఉరవకొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆ కుటుంబం వీధిపాలైనది తల్లి తండ్రిని కోల్పోయిన మాకు దిక్కవరంటూ అర్ధనాథాలతో రోదించడం చూపరులకు కంటతడి పెడుతున్నది మా బాగోగులు చూసే వారు ఎవరు అంటూ కన్నీరు కారుస్తున్న అమ్మాయిలను ఆపడం కష్టమైనది ప్రభుత్వం నిర్మల బాయి కి 15000 పెన్షన్ మంజూరు చేసి జీవనాధారం కొరకు సహాయపడాలని కోరుతున్నది పీజీ చదువుతున్న యశోద భాయి కి ఉన్నత విద్య అభ్యసించుటకు ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలు అభ్యుదయ సంఘాల వారు మానవతా దృక్పథంతో ఆ దిక్కులేని అనాధ గిరిజన అమ్మాయిలను ఆదుకోవాలని బంజారా సంఘం ప్రతినిధి నంగరేర్ నాయక్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ విజ్ఞప్తి చేశారు

## విలీనం పేరుతో పాఠశాలను తరలింపు ఆపండి

ఉరవకొండ, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
సింగనమాల మండలం రాచేపల్లి గ్రామంలో బీసీ కాలనీలో విలీనం పేరుతో పాఠశాలను తరలింపు ఆపండి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ రాచేపల్లి గ్రామంలో ఎంపీపీఎస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1 తరగతునుండి 5 తరగతి మూడు రూములతో పాఠశాల నడుస్తుంది. అయితే ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల వల్ల 1,2 తరగతులను 3,4,5 తరగతులను విడగొట్టి పక్కనున్న పాఠశాలలో కలిపే ప్రయత్నం చేస్తున్నది, అని విద్యార్థి తల్లిదండ్రులు గతంలో మండల విద్యాధికారికి విన్నపం చేసిన, పట్టించుకోలేని పాపాన ఉంది. అందుకు కావున ఏదైతే ప్రభుత్వ నిబంధన వలన పాఠశాలలో మాత్రం వలన పిల్లలు విద్యార్థి తల్లిదండ్రులు నాన్న ఇబ్బందులు లో ఏర్పడతాయని, తల్లిదండ్రులు అధికారులు జరుపుకుంటున్నారు, పాఠశాలకు వెళ్లాలన్న, ఒకే రోడ్డు ఉంది, ఆ రోడ్డు మీదే వాహనాలు పశువులు, విద్యార్థులుపోవాల్సిన అవసరం వస్తుంది అలా వెళ్తే విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని, విద్యార్థి తల్లిదండ్రులు అధికారులు వేడుకుంటున్నారు, పేద తల్లిదండ్రులను దయవుంచి, పూర్వ పద్ధతిలో ఉన్న పాఠశాలను అలాగే కొనసాగించాలని అధికారులకు విన్నపించుకుంటున్నాం, లేనిపక్షంలో, అధికారులు ఎంత విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు విద్యను అభ్యసించుకుంటామని విద్యార్థి తల్లిదండ్రులు తొక్కుకొస్తున్నారు, ఈ ఎస్ఎఫ్ఐ నాయకులు, విజయ్, విద్యార్థి, తల్లిదండ్రులు రమేష్, రవి, రవీంద్ర, బాలు, జయప్రకాష్, వంశి తదితరులు పాల్గొన్నారు



## మామిడి చెట్లు నరికివేసిన విషయం పై తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన



పెద్దవడుగూరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం చిత్రచేడు గ్రామానికి చెందిన ఎస్సీ వర్గీయులైన చిన్న నారాయణ, లక్ష్మన్న, పుల్లయ్య, అనే వ్యక్తుల పొలాల్లో మామిడి చెట్లు నరికివేసిన విషయం పై సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు చిత్రచేడు గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు తమ పొలంలో విద్యుత్తు స్టార్టర్ల తోపాటు పరికరాలలో ఎత్తుకెళ్లి కాపు కొచ్చిన మామిడి చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికి వేశారని వారిని కఠినంగా శిక్షించాలని తాసిల్దారు ఉషారాణిని కోరారు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ, కత్తుల కొండయ్య, భూపతి, కుమార్, తదితరులు కోరారు

## మట్కా బీటర్ అరెస్ట్. రూ10,140/లు స్వాధీనం

ఉరవకొండ, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణము, కామన్నకట్ట ఏరియాలో మట్కా రాస్తున్న బీటర్ కె.ఎర్రిస్వామిని అరెస్ట్ చేసి అతని నుంచి రూ 10,140/లు స్వాధీనం చేసుకొన్నట్లు అర్బన్ సీఐ మహానంది తెలిపారు. చీటీలు స్వాధీనం.చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.






## మాదిగ కులస్తులకు వ్యవసాయం భూమి ఉండకూదా!.. తాసిల్దార్ మాకు న్యాయం చేయండి..

ఉరవకొండ, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం బూదగవి గ్రామం సర్వేనెంబర్ 56 సి నందు 3.00 ఎకరాల భూమిని హరిజన కులస్తుడైన హరిజన పంద్రప్ప %ం/శీ%వంద్రప్పకు 1978లో అప్పటి తాసిల్దార్ డి పట్టా పాసుపుస్తకం మంజూరు చేయడం జరిగిందని డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానర్టింగ్ సభ్యుడు కౌకుంట్ల రవి, దండోరా తాలూకా అధ్యక్షుడు రామాపురం చెన్నప్ప, డివిజన్ అధ్యక్షుడు ఎం రామాంజనేయులు తెలిపారు.

సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దాదాపుగా

47 సంవత్సరాలుగాలి భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని , మొన్నటి రోజు బీసీ సామాజిక వర్గానికి చెందిన షేక్షానపల్లి గ్రామనివాసి మల్లికార్జున, గడదప్ప కొంత మంది ఈ 56 సి సర్వేనెంబర్ భూమి రిజిస్ట్రేషన్ భూమి అని చెప్పి అధికారులను ,

మా వాళ్లని మభ్యపెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూన్నారు. మొన్న గ్రామం నందు జరిగిన భూ సర్వే కార్యక్రమం నందు

ఈ విషయం విచారణకు రాగా ఊరి జనం మా భూమికి



ఇరువైపులు ఉన్నవారు ఈ భూమి మాదిగ హరిజన వంద్రప్పకు చెందినదని ఇప్పటివరకు వాళ్లే సాగులో ఉన్నారని చెప్పడం జరిగిందన్నారు.

కానీ అతను ఇంతటితో ఆగకుండా మమ్ములను మరియు అధికారులను ఇబ్బందులకు గురి చేస్తూ అధికారులను భయ-భ్రాంతులకు గురి చేస్తూ మా మాదిగల భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నాడు.

తాసిల్దార్ మాదిగలైన మాపై దయవుంచి మావాళ్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల ఈవిషయన్ని జిల్లా ఎస్పీ దృష్టికి , కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు


## 47 సంవత్సరాలుగా సాగులోఉన్నాం

ఉరవకొండ, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం బూదగవి గ్రామం సర్వేనెంబర్ 56 సి నందు 3.00 ఎకరాల భూమినిహరిజన పంద్రప్ప సాగు చేసుకొంటున్నారు

1978లో అప్పటి తాసిల్దార్ గారు డి పట్టాతో సహా పాసుపుస్తకంపొందారు.

47 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మొన్న. బీసీ సామాజిక వర్గానికి చెందిన షేక్షానపల్లి గ్రామనివాసి మల్లికార్జున కొంత మంది ఈ 56 సి సర్వేనెంబర్ భూమి రిజిస్ట్రేషన్ భూమి అని చెప్పి అధికారులను మభ్యపెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూన్నారని భాధితులు ఆరోపించారు.



భూ సర్వే కార్యక్రమంలో

ఈ విషయం విచారణకు రాగా ఊరి జనం మరియు మా భూమికి ఇరువైపులు ఉన్నవారు ఈ భూమి మాదిగ హరిజన వంద్రప్పకు చెందినదని ఇప్పటివరకు వాళ్లే సాగులో ఉన్నారని చెప్పడం జరిగిందన్నారు అధికారులను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు.

## జకీవుల్లా మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు....



అనంతపురం, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

జకీవుల్లాకు ఘన నివాళులర్పించిన ఎంపీ గారు,అనంతపురం

అనంతపురం.(అనంత ప్రభ)అనంతపురం ఈరోజు తెలుగుదేశం య-ఎమ్.పి.అంబికా లక్ష్మి నారాయణ

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ విప్పు మరియు రాయదుర్గం శాసనసభ్యులు శ్రీ కాలువ శ్రీనివాస్ గారు, అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌బీ అనంతపురం స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారు , ఆలం నర్సా నాయుడు గారు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మాజీ ఎంపీ( రాజ్యసభ) సైపుల్లా, జకీవుల్లా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం జకీవుల్లా ఎంతో కృషి చేశారు అని ఎంపీ గారు తెలియజేశా-రు.

గత ఐదేళ్లపాటు పార్టీ క్యాడర్ ను నిలుపుకుంటూ కష్టపడ్డ జకీవుల్లా ప్రస్తుతం డోన్ ఇన్చార్జిగా, అబ్జర్వర్ గా, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా జకీవుల్లా గారు సేవలందిస్తున్నారు

అలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీ కార్యకర్తలకు చాలా బాధాకరమని అని ఎంపీ గారు తెలియజేశారు.












## వట్టివేరుతో.. అందాన్ని మెరిపించేయండి..!



వట్టి వేరు... సకల సుగుణాలకూ పెట్టింది పేరు. పురాతన కాలం నుంచి సంప్రదయా ఔషధాలలో వట్టివేరును వాడతారు. వెట్టివేరులో ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 వంటి ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి, చాలా మంది వట్టివేరు షర్బత్ తాగుతూ ఉంటారు. దీనిలోని ఔషధ గుణాలు శరీరంలో విష వ్యర్థాలను, సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. వేట్టివేరు రక్తప్రసరణను పెంచి, బీపీని తగ్గిస్తుంది. వట్టివేరు కేవలం ఆరోగ్య ప్రయోజనాలనే కాదు.. సౌందర్య ప్రయోజనాలను అందిస్తుంది. వట్టివేరులో శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మొటిమలు, అలెర్జీల నుంచి ఉపశమని ఇస్తాయి. వట్టివేరు వల్ల చర్మానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో.. ఈ స్టోరీలో చూద్దాం.

వట్టివేరులో క్యూసిమోల్, వెటివెరోల్స్, ఐసోప్రొపెనిల్, ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. దీనిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. దీనిలో చర్మాన్ని పునరుజ్జీవింపజేసే లక్షణాలు కూడా ఉంటాయి.

చర్మాన్ని మెరిపిస్తుంది..

ఆయుర్వేదంలో చర్మాన్ని ప్రకాశవంతం చేసే మూలికగా.. వట్టివేరును వర్గీకరించారు. వట్టివే-రులోని ఫైటోకెమికల్స్‌కు మెలనోజెనిసిస్‌ను అణిచివేసే సామర్థ్యం ఉంది. మీ స్కిన్ కేర్ రొటీన్‌లో వట్టివేరు, వట్టివేరు నూనె ఉపయోగిస్తే.. డార్క్ స్పాట్స్, మొటిమల మచ్చలు, టాన్ తొలగుతుంది. స్కిన్ టోన్ గణనీయంగా పెరుగుతుంది.

జిడ్డు చర్మం ఉంటే..

హార్మోన్ల అసమతుల్యత సేబాషియస్ గ్రంథుల హైపర్యాక్టివిటీకి, సెబమ్ అధికంగా ఉత్పత్తి కావడానికి కారణం అవుతుంది. దీని వల్ల చర్మం జిడ్డుగా మారి, మొటిమల సమస్యకు దారితీస్తుంది. మీరు జిడ్డు చర్మంతో ఇబ్బంది పడుతుంటే.. వట్టివేరు అద్భుతంగా సహాయపడుతుంది. మీ స్కిన్ కేర్‌లో వట్టివేరు పొడిని యాడ్ చేసుకుంటే.. చర్మ స్రావాలు నియంత్రణలో ఉంటాయి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా మారుస్తుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.

చర్మ ఇన్ఫెక్షన్లకు చెక్..

స్కిన్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వట్టివేరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నయం చేస్తుంది. దీనిలోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబయల్ గుణాలు స్టెఫిలోకాకస్ బ్యాక్టీరియాతో పోరాడతాయి. గాయాలు తగిలినప్పుడు.. త్వరగా నయం చేస్తుంది. ప్యూరెంట్ పుండ్లు చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు.

మొటిమలకు చెక్..

వట్టివేరు మొటిమలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రంధ్రాలలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. సెబమ్ స్రావాన్ని నియంత్రించి, మొటిమలను నివారిస్తాయి. మీ బ్యూటీ ప్యాక్స్‌లో వట్టివేరు పొడి యాడ్ చేసుకుంటే మంచి రిజల్ట్ ఉంటాయి.

## పచ్చి మామిడి తింటే గుండెకి మంచిదా..

మామిడిపండ్ల సీజన్ వచ్చేసింది. అందరూ వీటిని హ్యాపీగా తింటూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, కాయల్ని తినడం కూడా చాలా బెనిఫిట్స్ ఉంటాయ్. పచ్చిమామిడి కాయల్లో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మంచివి.



జీర్ణక్రియ..

పచ్చి మామిడి, వివిధ జీర్ణ ఎంజైమ్స్ స్రవించడానికి గ్రేగులను ప్రేరేపిస్తుంది. దీనిని తినడం వల్ల అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, మార్నింగ్ సిక్‌నెస్ వంటి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. వీటిని తినడం వల్ల వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కూడా అందుతుంది.

ఏయే విటమిన్స్..

పచ్చి మామిడిలో విటమిన్ ఎ, సి, ఇలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. చిగుళ్ళ సమస్యల్ని దూరం చేస్తాయి. అంతేనా, వీటిని తీసుకోవడం వల్ల తెల్ల రక్తకణాలు పెరిగి వ్యాధులతో పోరాడే బలాన్నిస్తుంది.



గుండెకి చాలా మంచిది..

పచ్చి మామిడి పండ్లలో మాంగిఫెరిన్ కంటెంట్, ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ సా-థ్యిలు, ఫ్యాటీ యాసిడ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. దీంతో గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. మామిడి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. అందుకే వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది.

చర్మం, జుట్టుకి మంచిది..

నిజానికి మామిడిలో కొల్లాజెన్ శాతం ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు. దీనిని తీసుకోవడం వల్ల జుట్టు సమస్యలు దూరమై ఆరోగ్యంగా పెరుగుతుంది.

ఇమ్యూనిటీ..

పచ్చి మామిడిలో ఇమ్యూనిటీ పెంచే గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని జబ్బుల నుంచి కాపాడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ఓ కప్పు పచ్చి మామిడి రసంలో విటమిన్ ఎ , విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

## వేసవిలో ఈ జ్యూస్ తాగితే ఒంట్లో వేడి పోయి.. రిఫ్రెష్ అవుతుంది..!



ఆధ్యాత్మికంగానూ, ఔషధగుణాలపరంగానూ మారేడు వృక్షానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, ఆకులు, పువ్వులు ఇలా అన్నీ ఔషధాల్లో ఉపయోగపడేవే. వేసవి కాలంలో మనం మారేడు కాయల గురించి ప్రత్యేకకంగా చెప్పుకోవాలి. మారేడు కాయను ఇండియన్ క్విన్స్, గోల్డెన్ యాపిల్, స్టోన్ యాపిల్, వుడ్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను జామ్స్, జెల్లీలు, శీతలపానీయాలు, జ్యూస్, షర్బత్ తయారు చేసుకుంటూ ఉంటారు. వేసవికాలంలో మారేడు పండ్లు తినడం, జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి.. ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ అబ్రార్ ముల్తానీ మనకు వివరించారు.

ఈ పోషకాలు ఉంటాయి..

మారేడు పండు పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. దీనిలో ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్ విటమిన్ ఏ, సి, బి1, బి2 వంటి పోషకాలు ఉంటాయి.

బెస్ట్ సమ్మర్ డ్రింక్..

మారేడు జ్యూస్ సమ్మర్ బెస్ట్ డ్రింక్ అని డాక్టర్ అబ్రార్ అన్నారు. ఇది శరీరానికి చల్లదనంతోపాటు ఫ్రెష్‌నెస్ ఇస్తుంది. వేసవిలో ఈ పండు రసం తాగితే చాలా మంచిది. ఈ జ్యూస్ తాగితే.. ఒంట్లో వేడి పోవడంతో పాటు తక్షణశక్తి వస్తుంది. ఇది ఎండ వాతావరణానికి టానిక్‌గా పని చేస్తుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

మా రేడు పండ్ల రసం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మారేడు పండులోని కాల్షియం ఎముకలు, దంతాలు బలంగా ఉండేలా తోడ్పడుతుంది. మారేడు పండ్ల రసం తక్షణ శక్తిని ఇస్తుంది. రక్తహీనత దూరం అవుతుంది..

రక్తహీనత దూరం అవుతుంది..

మారేడు పండ్ల రసంలో విటమిన్ %దీ%2 ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. రోజూ మారేడు పండ్ల జ్యూస్ తాగితే రక్తలేమి దూరం అవుతుంది.

జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

పండిన మారేడు - ఒకటి, బెల్లం - రుచికి సరిపడా, దాల్చిన చెక్కపొడి - పావు టీస్పూను, జాజికాయ పొడి - పావు టీస్పూను, చల్లటి నీళ్లు -జ్యూస్‌కు సరిపడా. ముందుగా మారేడు పండును పగులకొట్టి లోపలి గుజ్జును వేరుచేయాలి. ఈ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి సరిపడా నీళ్లు పోసి బ్లెండ్ చేయండి. దీన్ని వడపోసి సరిపడా బెల్లం వేసుకోవాలి. చివరిగా దీనిలో దాల్చిన చెక్క, జాజికాయ పొడివేసుకుని జ్యూస్ ఎంజాయ్ చేయండి.